
చిగురుమామిడి : గునుకులపల్లిలో బతుకమ్మ ఎత్తుకున్న హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్ కుమార్


జమ్మికుంట : వావిలాల ప్రచారంలో మాట్లాడుతున్న హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి


కరీంనగర్ రూరల్ : చేగుర్తిలో జెండాలతో యువకులు


గొల్లపల్లి: రాఘవపట్నం ప్రజాఆశీర్వాద యాత్రలో ధర్మపురి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు


చొప్పదండిలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్


సుల్తానాబాద్‌రూరల్ : వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

# గడపగడపకూ..

## ప్రచారాన్ని హోరెత్తిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

- దూసుకుపోతున్న అభ్యర్థులు ● గొల్లపల్లిలో మంత్రి కొప్పుల ప్రజా ఆశీర్వాద యాత్ర
- ఇంటింటా విస్తృత ప్రచారం ● రాయికల్‌లో జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఓట్ల అభ్యర్థన ● వివిధ పార్టీల నాయకులకు పార్టీలోకి ఆహ్వానం
- చొప్పదండిలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ● నీరాజనం పడుతున్న జనాలు


కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి ప్రచారంలో డప్పు కొడుతున్న కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్


రాయికల్: ఇటిక్యాలలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): జిల్లాలో బీఆర్ఎస్ ప్రచారం ఊపందుకున్నది. ప్రత్యర్థి పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించడంతో పాటు బీ ఫాంలు ఇవ్వడంతో అభ్యర్థులు గ్రామ గ్రామాన, వాడ వాడనా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ దూసుకెళ్తున్నారు. ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలో ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇప్పటికే అనేక చోట్ల ప్రచారం చేశారు. శనివారం గొల్లపల్లి మండలం రాఘవపట్నం, గంగదేవిపల్లె, మల్లన్నపేట, వెంగళాపూర్ గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు మంత్రికి బ్రహ్మ రథం పట్టారు. అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి మంత్రి ఓట్లు అభ్యర్థించారు. అంతకుముందు రాఘవపట్నం ఆంజనేయస్వామి ఆలయంలో ముడుపు కట్టారు.

➡ జగిత్యాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్స్ సంఘం కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగులను ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ కలిసి మద్దతు కోరారు.

రెండో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. జగిత్యాలరూరల్ మండలం చల్‌గల్‌కు చెందిన బీజేపీ నాయకుడు అబ్బూరి మల్లేశంగౌడ్, 50 మంది యువకులు, కండ్లపెల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిరిమల్ల రాజయ్య బీఆర్ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే రాయికల్ మండలం మైతాపూర్, ఇటిక్యాల గ్రామాల్లో ఎమ్మెల్సీ రమణతో ప్రచారం చేశారు.

➡ చొప్పదండి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ శనివారం చొప్పదండి పట్టణంలోని పలు డివిజన్లలో విస్తృతంగా ప్రచారం చేశారు. గంగాధర మండలం మధురానగర్‌లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ తనయుడు ప్రతీక్ రావు, ఎమ్మెల్యే తనయుడు దీక్షిత్ బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. మరోపక్క రామడుగు మండల కేంద్రంలో రవిశంకర్ సతీమణి దీవెన కూడా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సాయంత్రం చొప్పదండిలో ఎమ్మెల్యే రవిశంకర్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.


సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల పట్టణంలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా నినదిస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు


సిరిసిల్ల రూరల్: మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు నేతలు


చేగుర్తి ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ జెండాలతో కళాకారులు, నృత్యం చేస్తున్న వృద్ధురాలు


పెద్దపల్లి టౌన్: ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి






కరీంనగర్ రూరల్: చేగుర్తి ప్రచారంలో కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్, నాయకులు


కోనరావుపేట : వెంకట్రావుపేట గ్రామంలో వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థికి స్వాగతం పలుకుతున్న మహిళలు


కరీంనగర్ మండలం చేగుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి గంగులకు స్వాగతం పలుకుతున్న మహిళలు


మంథని : బోయినిపేటలో ర్యాలీగా వస్తున్న మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్


కోల్‌సిటీ : గోదావరిఖని ఎల్‌బీ నగర్‌లో ప్రచారం చేస్తున్న నగర పాలక కోఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను, మహిళలు

